# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



గురువారం 2 జూలై 2026 పేజీలు : 8


## చెత్త వాహనాలు వెళ్లేందుకు అనుమతి

సంగారెడ్డి కలెక్టర్ ఆదేశాల మేరకు మళ్లి గ్రామస్తులతో రెండు రాష్ట్రాల అధికారుల సమావేశం

మూడు నెలలు దంపింగ్ యార్డుకు చెత్త వాహనాలు వెళ్లేందుకు వెసులుబాటు




## రైతుల బాధలు పట్టవా..

దుకాణాల్లో ఎరువులు అందుబాటులో ఉంచాలి

ముఖ్యమంత్రి మాటలు తెలంగాణకు అవమానం

ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



**కొల్చారం, జూలై 1:**

యాప్ ద్వారా యూరియా అందడం లేద ని, రైతుల బాధలు సర్కార్‌కు పట్టవా అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం ఆమె మెదక్ జిల్లా కొల్చారం మండలంలో పర్యటించారు. వసురామ్‌తండా గ్రామ పంచాయతీ ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూరియా బుకింగ్ కోసం రైతులు - మిగతా3లో




## మరో ముందడుగు

### సిద్దిపేట జిల్లా కొమురవెల్లి రైల్వేస్టేషన్‌కు కోడ్ కేటాయింపు

**కొమురవెల్లి,**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి రైల్వే స్టేషన్‌కు భారతీయ రైల్వేశాఖ(కేఐపీకే0943 6626) కోడ్ కేటాయించింది. దీంతో రైల్వే టికెట్ బుకింగ్, ప్రయాణికుల సమాచారసేవలతో పాటు ఇతర రైల్వే కార్యకలాపాల్లో కొమురవెల్లి రైల్వేస్టేషన్‌కు గుర్తింపు లభించింది  కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి రానుండడంతో ప్రయాణం మరింత సౌకర్యంగా మారనున్నది. ఇప్పటికే రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు పూర్తికాగా అధికారులు (కేఐపీకే09436626) కోడ్ కేటాయించడంతో కొమురవెల్లి రైల్వేస్టేషన్ ప్రారంభానికి మరో ముందడుగు పడింది.

## డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



డాక్టర్స్ డే సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లకు మెమెంటోలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. అనారోగ్య సమయంలో ప్రాణాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమించే ప్రతి వైద్యుడు సమాజానికి స్ఫూర్తిదాయకుడని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రెజింతల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మసూద్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, విష్ణు, జలేందర్, దిలీప్, సంగమేష్, అఖిల్, హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ వేదమే లక్ష్యం..!

**దత్తగిరి పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్**

**నూతన విద్యార్థులకు లింగదీక్షలు**



**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సంప్రదాయాల పరిరక్షణే తమ ఆశ్రమం ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా వేద విద్యను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ సంకల్పమని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం దత్తగిరి మహారాజ్ వేద పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 33 మంది విద్యార్థులకు లింగదీక్షలు నిర్వహించి వేద విద్యను ప్రారంభించారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిం చడంతో పాటు యువతలో భారతీయ విలువలు, ధార్మిక చింతనను పెంపొందించేందుకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి, మహామండలేశ్వరు లు సిద్ధేశ్వ రానంద గిరిమహారాజ్ ఆధ్వర్యంలో వేద పాఠశాల విజయవంతంగా కొనసాగడం అభినందనీయమన్నారు. వేదాంత జ్ఞానంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, అన్ని వర్గాల విద్యార్థు లకు వేద విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అంతకు ముందు ఆశ్రమ ఆవరణలో లక్ష జపయజ్ఞం నిర్వహించి కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో ఆశ్రమం సందడిగా మారింది. నూతన విద్యార్థుల ప్రవేశ కార్యక్రమంలో రాజయోగ పీఠాధిపతి రాచయ్య స్వామి, నందిని గిరి మాత, ఆనంద గిరి, సిబ్బంది శివశక్తి, అనిత, శ్రీపాద్ స్వామి, చింటూ స్వామి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

## దిగ్వాల్ పాఠశాలను అభినందించిన స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర రావు







**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిగ్వాల్‌లో ఈ రోజు మండల స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల విద్యాధికారి (యంఈఓ), పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఎంపీఇఓ వెంకట రెడ్డి, దిగ్వాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొన్నారు. తనిఖీ సమయంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం, టాయిలెట్లు, పాఠశాల తోట (గార్డెన్), పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చించి,వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రగతి పై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రతి సంవత్సరం ట్రిపుల్ ఐటీ బాసరలో ఇంజనీ రింగ్ కోర్సుకు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణ మని పేర్కొని ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, భోజనం రుచిచూసి ప్రశంసలు తెలియజేశారు. అనంతరం దిగ్వాల్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి కిచెన్, టాయిలెట్లు, స్టోర్ గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం మంచి నాణ్యతతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** సీఎం సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు మంగళవారం పంపిణీ చేశారు. కొండాపూర్ మండలంలో పలు గ్రామాల చెందిన 7 బాధిత కుటుంబాలకు రూ.5లక్షల75 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చెర్మన్ ప్రభు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ లు శ్రీకాంత్ రెడ్డి,మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశం నాయకులు సతీష్, రాజు, జానయ్య, వినీత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## 'కళ్యాణ మస్తు' పథకం కింద రూ.11,016 ఆర్థిక సాయం అందజేత



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 1:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దోసపల్లి గ్రామ సర్పంచ్ దత్తు బిరధర్ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామంలోని ప్రతి ఆడపడుచు వివాహానికి 'కళ్యాణ మస్తు' పథకం ద్వారా రూ.11,016 ఆర్థిక బహుమతి అందజేస్తామని ఇచ్చిన హామీ మేరకు తాజాగా మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. దోసపల్లి గ్రామానికి చెందిన అశ్విని వివాహం జూకల్ గ్రామానికి చెందిన రాజశేఖర్‌తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు సేరి తేజమ్మ, సిద్ధిరాం లకు సర్పంచ్ దత్తు బిరధర్ రూ.11,016 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేస్తున్న సర్పంచ్ దత్తు బిరధర్‌ను అభినందించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్పంచ్ దత్తు బిరధర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు దోసపల్లి గ్రామంలో జరిగిన నలుగురు ఆడపడుచుల వివాహాలకు 'కళ్యాణ మస్తు' పథకం కింద ఒక్కొక్కరికి రూ.11,016 చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతిని ధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం పాల్గొన్న జహీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు



**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం జహీరాబాద్ మండలం కాశంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో బంటు హారీష్కు సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జహీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పి.నరసింహ రెడ్డి సిడిసి చైర్మన్ మొహమ్మద్ మోబిన్ సిడి సి డైరెక్టర్ మల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రాములు, టిపిసిసి ఎస్సి సెల్ మాజీ వైస్ చైర్మన్, కే భీమయ్య, గ్రామ సర్పంచ్ బి రవి మాజీ సర్పంచ్ రాజు సీనియర్ నాయకులు కే నర్సింలు మాజీ సర్పంచ్ బి నర్సింహారెడ్డి హిమాం పటేల్ జహీరాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి గ్రామ నాయకులు కేశవరెడ్డి పాలవూరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దిడిగి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొగలప్ప కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహ రెడ్డి గ్రామ సర్పంచ్ జగదాంబ సోమశేఖర్ గ్రామ అధ్యక్షులు సోమశేఖర్ ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి డిప్యూటీ సర్పంచ్ సురేష్ పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డేను సేవా దినోత్సవంగా మార్చిన లయన్స్ క్లబ్





**అందోలు, (ప్రజాజ్యోతి):** డాక్టర్స్ డే సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ సమాజానికి ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శంగా నిలిచింది. ఒకే రోజు విద్య, వైద్యం, పర్యావరణం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టి సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. క్లబ్ అధ్యక్షులు జీఆర్. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన “డాన్ టు డస్క్” కార్యక్రమంలో ఉదయం మార్నింగ్ వాక్‌తో ప్రారంభమైన సేవా కార్యక్రమాలు సాయంత్రం వరకు కొనసాగాయి. డాకూర్ గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు చికిత్స అందించగా, గోపాలమిత్ర భవనం వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్లేట్లు, బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు. జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అలాగే స్థానిక డీఎన్ రెడ్డి ఆసుపత్రిలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ డాక్టర్ కే.అనంతరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, కోశాధికారి జీ. సంతోష్, సభ్యులు మాణిక్ రెడ్డి, పి. సంతోష్, కొత్త శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డాకూర్ సర్పంచ్ పి.



వసంత్ రెడ్డి, ఉప సర్పంచ్ మురళి, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కలా లి రమేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు అనిల్, కార్యదర్శి జనార్దన్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ విహారిక, గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య, గోపాలమిత్ర కె ఆర్. ప్రభు, ఎంఈఓ బండి కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ వహీద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి, నాయకులు మల్లేశం, పద్మారావు తదితరులు పాల్గొని పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఉపాధి చట్టాన్ని దెబ్బతీసే “విబి జీ రామ్ జీ చట్టాన్ని” రద్దు చేయాలి

ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

రోజుకు రూ.600కూలి రేటు పెంచాలి, 200 పని దినాలు కల్పించాలి

ఫోటో క్యాప్చర్ ను రద్దు చేయాలి

సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిముల మాణిక్

**కొండాపూర్ ప్రజా జ్యోతి** గతంలో 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వామపక్షాల బలముతో కేంద్ర యూపీఏ ప్రభుత్వం కొన్ని చెరతులతో ఉపాధి చట్టాన్ని తీసుకురావడ జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు పేద కూలీలకు గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపయోగపడుతున్నటువంటి పనిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము అట్టి పనిని నీరుగార్చే ప్రయత్నం చేస్తా ఉంది కనుక ఉపాధిని గతంలో విధంగానే పాత పద్ధతిలోనే కొనసాగించాలి ప్రతికూలికి 600 రూపాయలు ఇవ్వాలి ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలి. పని జరిగిన చోట ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల జీవిత బీమా మెడికల్ కిట్లు, పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఉపాధి కూలీల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వం గద్దె దించడం ఖాయమన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి – రామ్ చట్టాన్ని తెచ్చి గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ఇప్పుడు ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% ఇవ్వాలని రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందన్నారు ఫోటో క్యాప్చర్ చేయడం వల్ల చాలామంది కి రాకపోవడం వల్ల ఉపాధి కూలికి దూరమైపోతున్నారు టు టైమ్స్ ఫోటోలు తీయ డం రద్దు చేయాలి పాత పద్ధతిలోనే ఉపాదా మని కొనసాగించాలి అలాగే గ్రామ పంచా యతీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూ పాయలు ఇవ్వాలి ఈ ఎస్ఐ పీఎఫ్ యూని ఫాం ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల





ఇన్సూరెన్స్ ఇవ్వాలి ఆ కుటుంబంలో గవర్నమెంట్ ఉద్యోగం కల్పించారు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలి స్వామినాథ సిఫారసులను అమలు చేయాలి రైతులకు విత్తనాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ధర అందించాలి కార్మికులకు నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య సిఐటియు మండల నాయకులు బాబురావు కంపెనీల యూనియన్ నాయకులు శ్రీధర్ పరమేష్ వేణు రెడ్డి నాయకులు గోపాల్ మధు వెంకయ్య శారద సుశీల తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

-- డీఎంహెచ్ఓ డా. లలితాదేవి



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 1: వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరమని, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. లలితాదేవి సూచించారు. బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిజాంపేట్ పీహెచ్‌సీ, మాసన్‌పల్లి సబ్ సెంటర్, కల్హేర్ పీహెచ్‌సీ, సుల్తానాబాద్ సబ్ సెంటర్, సిర్గాపూర్ పీహెచ్‌సీ, తుర్కపల్లి సబ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి, సేవల మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ..ఎన్‌సీడీ, మలేరియా తదితర వ్యాధుల వివరాలను ప్రతిరోజూ నవీకరించాలని, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సమావేశం అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డా. శశాంక్, డా. నాగనిర్మల, డీటీసీఓ డా. అరుణకుమారి, ఎన్‌సీడీ డా. దీప్తి, ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్ఓ మరియు డీఎంఓ డా. ప్రవీణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## యువకుడి అనుమానాస్పద మృతి.. కేసు దర్యాప్తు



**రాయికోడ్ జూలై 1 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్ల రాయిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రజిల్ (25)తండ్రి దుర్గయ్య అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. యువకుడు తన ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు.అయితే ఈ మృతిపై తమకు అనుమానం ఉందని పేర్కొంటూ కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ,అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు.సంఘటన స్థలాన్ని జహీరాబాద్ డీఎస్పీ శ్రీ బి. సైదా, జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జక్కుల హనుమంతు, సబ్‌ఇన్‌స్పెక్టర్ చైతన్య కిరణ్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. కుటుంబ సభ్యులను, స్థానికులను విచారించి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. మృతికి గల అసలు కారణాలు దర్యాప్తు అనంతరం వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు.

# వి బి జి రాంజీ చట్టాన్ని రద్దుచేయాలి

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలి

**హత్నూర 2జులై (ప్రజాజ్యోతి)** మండల పరిధిలో ని తదితర గ్రామాలలో వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను బిజెపి ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో హత్నూర మండలంలోని వివిధ గ్రామపంచాయతీల దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది హత్నూర మండలంలోని వివిధ గ్రామాల్లోఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు శేఖర్హత్నూర మండలంలోని సిరిపురం. తెల్ల రాళ్ల తండా.గోవిందరాజు పల్లి. లింగాపూర్. చీక మద్దూర్. కొన్యాల. మాదారం. పన్యాల్. నవపేట్. హత్నూర. దేవులపల్లి. కాసాల. దౌల్తాబాద్. వివిధ గ్రామాలలో మోడీ ప్రభుత్వం జీ రాంజీ పేరుతో ఉపాధి హామీ పేరును మార్చి నూతనంగా తీసుకురావడం జరిగిందని దీనిని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు 40% రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం 60% నిధుల కేటాయించడాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ముఖ్యమంత్రులు కూడా వ్యతిరేకిస్తున్నారు మన రాష్ట్రంలో ఈ చట్టం అమలు అయితే సుమారు 12 నుంచి 15 వేల కోట్లు నిధులు అవసరం ఉపాధి



హామీకే పెట్టాల్సి ఉంటుందని దాని వల్ల మిగతా సంక్షేమ కార్యక్రమాలు ఆటంకం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం దేశంలోని ఆర్థిక మాధ్యం సంక్షోభంలో ఉన్న పరిస్థితులు దాపురించి ఉన్నాయి ఇలాంటి సమయంలో గ్రామీణ వ్యవసాయ కూలీలకు నూతనంగా చట్టాలు చేస్తూ సవరణలు చేసి ఇబ్బందులకు గురిచేస్తుంది ఫోటో క్యాప్సరింగ్ వల్ల ఉపాధి హామీ కూలీలు ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయిలో ప్రజాసంఘాలుగా వెళ్లి తెలుసుకోవడం జరిగిందని అన్నారు కొత్త విద్యుత్ సవర్ణ బిల్లు

# వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి



-పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

-కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 1: వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని వ్యవసాయ



కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలకు మద్దతుగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో కంగ్టి మండలం కేంద్రంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు మాట్లాడుతూ..కేంద్రం ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరుతో కొనసాగుతున్న చట్టాన్ని మార్చి వీబీజీ రాంజీ చట్టాన్ని అమలు చేయడం సరికాదన్నారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ జూలై 1 నుండి కేంద్ర ప్రభుత్వం కేంద్రం వాటా 60 శాతం రాష్ట్రం వాటా 40 శాతం అనే నిబంధన, సమ్మర్ అలవెన్స్ ఇవ్వద్దని, నిరుద్యోగ భృతి రాష్ట్ర పరిధిలో ఉంటుందని చెప్పడం అంటే పేదలకు ఉపాధిని దూరం చేయడమేనని అన్నారు. ఇప్పటికే ముఖ ఆధారిత రెండు పూటల హాజరు వలన సాంకేతిక కారణాల ఇబ్బందులు ఏర్పడి అప్లోడ్ కాకపోవడంతో గంటల తరబడి ఫోటోల కోసం వేచిఉండటం వలన కూలీలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ ఫోటోల క్యాప్చరింగ్ పద్ధతిని రద్దు చేయాలని, కూలీలకు పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మంచినీళ్లు టెంటు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, 15 రోజులు చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించాలని, బడ్జెట్లో ఉపాది హామీకీ ఎక్కువ నిధులు కేటాయించి పేదలందరికీ పనులు కొనసాగించాలని, వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు సురేష్ కంగ్టి నాయకులు యం. లాలప్ప, ప్రజా సంఘాల నాయకులు విజయ్ , రాజు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# హోతి(కె) డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నీరు, కరెంటు సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు

తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలి

సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్

సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద పర్యటన



**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** హోతి(కే) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రత్యేకించి నీరు, కరెంటు సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు.బుధవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద ప్రజల సమస్యలను సిపిఎం ఆధ్వర్యంలో తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు అక్కడి ప్రజలకు కనీసం నీటి సదుపాయం, వీధి దీపాల సమస్యలను కూడా పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ ఉన్న బోర్ లలో నీరు ఉన్నాయని కనీసం మోటార్స్ బిగించాలని, వీధి దీపాలు వేయాలని మున్సిపల్ వారికి అనేక సార్లు విన్నవించినా పరిష్కారం చేయక పోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి, ముత్తాబీర్, బక్కన్న, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్: కృష్ణాపూర్‌లో భవానీమాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా



**కల్హేర్, జూలై 1 (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలోని మెట్టుకుంట తండాలో భవానీమాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహోత్సవంలో ప్రముఖ మాజీ ఎమ్మెల్యేలు మహారెడ్డి విజయపాల్ రెడ్డి, మహారెడ్డి భూపాల్ రెడ్డి వేర్వేరుగా పాల్గొని భవానీమాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తండా నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## చెత్త వాహనాలు వెళ్లేందుకు అనుమతి

జహీరాబాద్, జూలై 1 : తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండల పరిధిలోని మల్గి గ్రామంలో కొన్ని నెలలుగా చెలరేగిన చెత్తదుమారంపై ఎట్టకేలకు జిల్లా అధికారులు స్పందించారు. బుధవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన 'మల్గి చెత్తదుమారం' అనే కథనానికి సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో పాటు సంబంధిత జిల్లా అధికారులు స్పందించారు.

ఈమేరకు మండలంలోని మల్గి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో కర్ణాటకలోని బీదర్ నగర మే యర్ గౌసొద్దీన్, డిప్యూటీ కమిషనర్ సిద్దుగొండ తదితరులతో న్యాల్‌కల్ మండల తహసీల్దార్ ప్రభులు, అభివృద్ధి అధికారి, జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, హద్నూర్ ఎస్సై దోమ సుజిత్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రావు, గ్రామస్తులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ నాయకులు, ప్రజలు మాట్లాడుతూ కొన్ని నెలలుగా గ్రామ శివారు గుండా డంపింగ్‌యార్డుకు చెత్తవాహనాలు తరలించడంతో దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారని సంబంధిత అధికారులతో మొరపెట్టుకున్నారు. డంపింగ్‌యార్డుకు వెళ్లే దారిగుండా పొలాలకు వెళ్లే రైతులపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయన్నారు. డంపింగ్ యార్డుకు తరలిస్తున్న చెత్తవాహనాలతో ఏర్పడుతున్న ఇబ్బందులతోనే వాహనాలను అడ్డుకున్నామని స్పష్టం చేశారు.

## రైతుల బాధలు పట్టవా..

-మొదటిపేజీ తరువాయి

పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటికి కునుకు లేకుండా యూరియా కోసం రైతులు ఎదురు చూసే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు యూరియా బుకింగ్ కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఇచ్చిన విధంగానే షాపుల్లో ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణను కించపర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడటాన్ని ఆమె ఖండించారు. రైతు భరోసా విషయంలో ప్రభుత్వం లేనిపోని ఆడంబరాలకు పోతున్నదన్నారు. ప్రభుత్వం మాటలు కోటలు దాటితే చేతలు గడపదాటవని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో 11 సార్లు లక్ష మంది రైతులకు రూ73 వేల కోట్ల రైతు బంధు పైసలు వేశారని, ఒక్క రోజే ఖాతాల్లో డబ్బులు పడేవని గుర్తుచేశారు. రేవంత్ రైతు భరోసా రెండు ఎకరాలకే పరిమితం చేస్తూ మిగతావి ఎగ్గొట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎగ్గొట్టారన్నారు. కేసీఆర్ రైతు బాంధవుడైతే రేవంత్ రైతు ద్రోహిగా మిగిలిపోయారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవితేజరెడ్డి, సర్పంచ్‌లు వినోద్‌నాయక్, మోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, బాగారెడ్డి, కరెంటు రాజాగౌడ్, మల్లేశం, గోదావరి, ఎల్లేశం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేట్ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ సురేష్



**కల్హేర్, జూలై 1 (ప్రజా జ్యోతి):** బీబీపేట్ గ్రామంలోని ప్రీ-ప్రైమరీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి (ఎంఈఓ) సురేష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింగ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం దరఖాస్తు గడువు పొడిగింపు

**వికారాబాద్ :** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద మైనారిటీ విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం (స్ప్రింగ్ సీజన్ - 2026) దరఖాస్తు గడువును పొడిగించినట్లు వికారాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. సుధీర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా ఉపకార వేతనం పొందాలనుకునే విద్యార్థులు ప్రభుత్వం ద్వారా ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో 2026 జనవరి 1వ తేదీ నుంచి జూన్ 30వ తేదీలోపు ప్రవేశం (అడ్మిషన్) పొంది ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు జూలై 15 వ తేదీ వరకు వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు కలెక్టరేట్ లోని తమ కార్యాలయంలో (నం16) సంప్రదించాలన్నారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు' విద్యార్థులు ' దరఖాస్తు చేసుకునే దేశాల జాబితా మరియు అభ్యర్థుల ఎంపిక విధానం తదితర సమాచారాన్ని అధికారిక వెబ్సైట్లో పొందుపరిచినట్లు అధికారి ఎం.సుధీర్ వివరించారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు సకాలంలో స్పందించి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఓడిపోతాడని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది

**హైదరాబాద్ :** వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని నిన్న రేవంత్ రెడ్డి ఒప్పుకున్నాడని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చనిపోయింది, మొలకెత్తనివ్వను అన్నాడు. కానీ నిన్న అధికారం శాశ్వతం కాదు, ప్రభుత్వాలు మారుతుంటాయి, కేసీఆర్ గెలిచినా ఏమీ చేయడు అంటున్నాడు. అంటే ఓడిపోతాడని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. రైతులు నన్ను కంచె వేసి కాపాడుకోవాలి అని వేడుకుంటున్నాడు. రైతు డిక్లరేషన్ పేరిట రైతులను నిండా ముంచినందుకు నిన్ను రైతులు కాపాడతారా అని ప్రశ్నించారు.

## ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలి


### రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ :** రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలను సాధించడానికి ఆదాయ సమీకర ణపై కచ్చితంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లీకేజీలను అరికట్టి ఆదాయ సమీకరణకు సంబంధించి చేజింగ్ సెల్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై ముఖ్యమంత్రిరు ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షిం చారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సలహాదారు కె రామకృష్ణారావు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదాయ పెంపు విషయంలో ముఖ్యమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్తో పాటు ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిం దేనని అధికారులకు స్పష్టం చేశారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా శాఖలవారీగా బడ్జెట్లు తయారు చేసుకోవాలని చెప్పారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రధానంగా భూసేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించే బడ్జెట్ ఊహాజనితం కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని, వాస్తవికత ఆధారంగానే బడ్జెట్ రూపకల్పన జరగాలని స్పష్టం చేశారు. ఆయా శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

## మోతుకుల కుంట ఔట్‌లెట్లో గుర్తు తెలియని మృతదేహం

**హైదరాబాద్ :** నాలాల్లో పూడిక తీస్తున్నప్పుడు.. పరుపులు, దిండులు, బెడ్‌షీట్లు, పెద్దమొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు బయట పడడం ఇప్పటివరకూ గమనిస్తూ వస్తున్నాం. బుధవారం హైడ్రా డీఆర్ ఎఫ్, మాన్సూన్ రెస్పాన్స్ టీంలు కలసి పూడికతీస్తుండగా.. ఏకంగా ఒక మృతదేహమే బయటపడింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం మచ్చబొల్లారంలోని మోతుకుల కుంట ఔట్లెట్ నాలాలో పూడిక తీస్తుండగా గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. పెద్దమొత్తంలో పేరుకుపోయిన చెత్తను జేసీబీతో తొలగిస్తుండగా.. ఈ మృతదేహం చెత్తతో కలసి బయటకు వచ్చింది. ఏమాత్రం గుర్తు పట్టడానికి వీలు లేకుండా.. ఎముకలకు శరీరం అతుక్కుని ఉంది. అల్వాల్ పోలీసులకు హైడ్రా సిబ్బంది సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఆ మృతదేహం సుమారు 15 రోజుల క్రితం నాటిదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

## నారాయణఖేడ్ డివిజన్‌లో 85,784 మంది రైతులకు రూ.58.38 కోట్ల రైతు భరోసా జమ. వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్



**కల్హే ర్. 1.జూలై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని 85,784 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా పథకం కింద మొత్తం రూ.58.38 కోట్లు జమ చేసినట్లు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు నూతన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి రైతు భరోసా నగదు జమ అయిన విషయాన్ని నిర్ధారించుకోవాలని సూచించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వం దశలవారీగా రైతు భరోసా సాయం అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.